రుణభారం మోయలేక..

చావే శరణ్యమని భావించి..

● పురుగుల మందు తాగిన తల్లిదండ్రులు, ముగ్గురు కుమారులు



స్ట్రెచర్‌పై అపస్మారక స్థితిలో వెంకటేశ్వరప్రసాద్, లత దంపతులు

దిల్‌సుఖ్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో ఓ కుటుంబం ఆత్మహత్యకు యత్నించింది. భార్యాభర్తలు, ముగ్గురు కుమారులు పురుగుల మందు తాగిన సంఘటన సోమవారం రాత్రి సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలుకు చెందిన వెంకటేశ్వరప్రసాద్(60), లత(55) దంపతులకు సందీప్(30), సాయి స్వరూప్(28), వంశీకృష్ణ(26) సంతానం. వెంకటేశ్వర ప్రసాద్ తొమ్మిదేళ్ల క్రితం కుటుంబంతో కలిసి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కోదండరాంనగర్ కాలనీలో నివసిస్తూ గౌతంనగర్ కాలనీలో కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవిస్తున్నారు. వెంకటేశ్వర ప్రసాద్, రెండో కుమారుడు సాయి స్వరూప్ కిరాణదుకాణం నడుపుతుండగా, మొదటి కుమారుడు సందీప్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. మూడో కుమారుడు వంశీకృష్ణ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు.

రూ. 12 లక్షలు అప్పు చేసి కిరాణా దుకాణాన్ని అభివృద్ధి చేశారు. గత ఏడాది దుకాణం ఉన్న వీధిలో రహదారి మరమ్మతు పనులు చేపట్టారు. పనులు పూర్తికాకపోవడంతో గిరాకీ తగ్గింది. రాబడి తగ్గడం, అప్పులకు వడ్డీ చెల్లిస్తుండడంతో పూట గడవడం కష్టం అయింది. ఏడాది నుంచి కిరాణా దుకాణం సరిగా నడవకపోవడంతో అప్పుల్లో కూరుకుపోయారు. వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొంది. అప్పు ఇచ్చిన వారు డబ్బు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో కొన్ని నెలలుగా తీవ్ర మానసికక్షోభకు గురవుతున్నారు. వీటి నుంచి బయట పడాలంటే తమకు చావే శరణ్యమని భావించారు. ఈ క్రమంలో సాయి స్వరూప్ గౌలిగూడ వెళ్లి వెళ్లి పీఎస్-77 అనే పురుగుల మందు కొనుగోలు చేసి తీసుకొచ్చాడు. సోమవారం రాత్రి కుటుంబ సభ్యులు ఐదుగురు పురుగుల మందును నీటిలో కలుపుకుని తాగారు.

పురుగుల మందు తాగామంటూ కిరాయిదారుడికి ఫోన్

తాము పురుగుల మందు తాగామని వెంకటేశ్వరప్రసాద్ తమ ఇంట్లో కింది పోర్షన్‌లో కిరాయికి ఉంటున్న వారికి ఫోన్ చేసి చెప్పాడు. వారు వెంటనే 100, 108కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి పైకి వెళ్లి తలుపు కొట్టారు. స్పృహలో ఉన్న రెండవ కుమారుడు తలుపులు తీశాడు. పోలీసులతో సంఘటన స్థలానికి చేరుకున్న సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి, ఎస్‌ఐ మారయ్య ఐదుగురినీ 108 అంబులెన్స్‌లో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ముగ్గురు కుమారుల ఆరోగ్యం నిలకడగా ఉందని, భార్యాభర్తలు అపస్మారక స్థితిలో ఉన్నట్లు వైద్యులు వెల్లడించారని ఎస్‌ఐ తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న బైకులతో పోలీసులు

బైకులు చోరీ చేస్తున్న ముఠా అరెస్ట్

●9 బైకులు స్వాధీనం, ఇద్దరు నిందితులతోపాటు మైనర్

సనత్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): బైక చోరీలకు పాల్పడుతున్న ఒక ముఠాలోని ఇద్దరు సభ్యులతోపాటు మైనర్ బాలుడిని సనత్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లికి చెందిన మజ్జి శివశంకర్ (20),మోతే గోవింద అలియాస్ గోవింద్ (19), మైనర్ బాలుడితోపాటు ముఠాగా ఏర్పడ్డారు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు బైక్ చోరీలు చేయడం మొదలుపెట్టారు. వీరందరూ కలిసి ఇళ్ల ముందు పార్క్ చేసి ఉన్న బైకులను చోరీ చేస్తున్నారు. జగద్గిరిగుట్ట, గోల్కొండ, కూకట్‌పల్లి, సనత్‌నగర్ ప్రాంతాల్లో 9 బైకులు చోరీ చేశారు. సనత్‌నగర్ ఎస్‌ఆర్‌టీలో కోటపల్లి రాములు అనే వ్యక్తి ద్విచక్రవాహనాన్ని చోరీ చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సనత్‌నగర్ పోలీసులు సీసీ టీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించారు. ఆదివారం చోరీచేసిన ద్విచక్రవాహనంపై వెళుతున్న ముగ్గురిని పోలీసులు గుర్తించారు. అదుపులో తీసుకొని ప్రశ్నించగా చోరీలు చేస్తున్న విషయాన్ని ఒప్పుకున్నారు. దాంతో వీరిని అరెస్ట్ చేసిన పోలీసులు వీరి వద్ద నుంచి 9 బైకులు స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు.

ప్రేమ పెళ్లి... కులం పేరుతో వేధింపులు

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకుని తరువాత భర్తతోపాటు కుటుంబం అంతా కులంపేరుతో దూషిస్తున్నారని ఓ యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యూసుఫ్‌గూడ యాదగిరినగర్‌కు చెందిన ఓ యువతి రెండు సంవత్సరాల క్రితం ఎస్.విష్ణుతో పరిచయం పెరిగి ప్రేమగా మారింది. వీరిద్దరి కులాలు వేరైనప్పటికీ విష్ణు, అతని తల్లి ఆ యువతి తల్లిదండ్రులను కలిసి పెళ్లికి ఒప్పించి గత సంవత్సరం జూన్‌లో వివాహం చేసుకున్నారు. వివాహ సమయంలో కట్నం కింద రూ.4 లక్షలు నగదు, 6.5 తులాల బంగారం ఇచ్చారు. వివాహం అనంతరం అన్నోజిగూడలోని అత్తవారింటికి వెళ్లింది ఆ యువతి. ఆమె అత్త ప్రతి రోజూ కులం పేరుతో దూషించటం, చేయిచేసుకోవటం చేసేది. భర్తకు విషయం చెప్పినా పట్టించుకోలేదు. ఆ తరువాత కులం పేరుతో దూషిస్తూ అదనంగా రూ.5 లక్షలు కట్నం, 3 ఎకరాల భూమి కావాలంటూ చిత్రహింసలు పెట్టారు. దీంతో ఆ యువతి పుట్టింటికి వచ్చింది. ఈ ఏడాది మార్చిలో ఆ యువతి ఓ పాపకు జన్మనిచ్చింది. కనీసం చూడటానికి కూడా రాకుండా తన భర్త వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, తనకు న్యాయం చేయాలని ఆ యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేసు వెనక్కి తీసుకోవాలని దాడి

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అతనిపై పెట్టిన కేసు వెనక్కి తీసుకోవాలని ఓ వ్యక్తి దాడి చేసిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉండే ఏ.నారాయణ ప్రవేట్ ఉద్యోగం చేస్తుంటాడు. జూన్‌లో పవన్ అనే యువకుడు అర్ధరాత్రి నారాయణ ఇంట్లోకి వచ్చి అతని కొడుకుని, కూతుర్ని కొట్టాడు. దీంతో నారాయణ అతనిపై కేసు పెట్టడంతో జైలుకు వెళ్లాడు. జైలు నుంచి తిరిగి వచ్చిన పవన్ అతని స్నేహితుడు ఈ నెల 29వ తేదీ తన సోదరుని ఇంటికి వెళ్లి వస్తున్న నారాయణను అడ్డుకుని తనపై గతంలో పెట్టిన కేసు వెనక్కి తీసుకోవాలని దాడి చేశారు. దీంతో నారాయణ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకు ఖాతా ద్వారా డబ్బు పంపిస్తానని మోసం

బంజారాహిల్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఏటీఎం వద్ద కలిసిన ఓ వ్యక్తి తన బ్యాంకు ఖాతా ద్వారా డబ్బు పంపిస్తానని మాయ మాటలు చెప్పి అసిస్టెంట్ డైరెక్టర్ వద్ద రూ.50 వేలు తీసుకొని మోసం చేశాడు. మంచిర్యాలకు చెందిన కామని సిరి కృష్ణ నగరంలోని బంజారాహిల్స్‌లో ఉంటూ సినీ పరిశ్రమంలో అసిస్టెండ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 28న తన వద్ద ఉన్న రూ.50 వేలు బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 5లోని ఎస్‌బీఐ ఏటీఎం సెంటర్‌కు వచ్చాడు. అప్పటికే ఏటీఎం సెంటర్‌లో ఉన్న ఓ వ్యక్తి తనకు లక్ష రూపాయలు అర్జంటుగా అవసరం ఉందని నగదు ఇస్తే బ్యాంకు ఖాతా ద్వారా డబ్బు పంపిస్తానని నమ్మబలికాడు. ముందు డబ్బు పంపించాలని సిరి కృష్ణ కోరాడు. సదరు వ్యక్తి ఫోన్ ద్వారా ఓ మెస్సేజ్ వచ్చింది. కాని డబ్బులు బ్యాంకు ఖాతాలో జమకాలేదు. డబ్బు బ్యాంకులోకి వచ్చేందుకు ఇంకో పది నిమిషాలు పడుతుందని నమ్మబలికిన వ్యక్తి రూ.50 వేలు తీసుకొని వెళ్లిపోయాడు. కాని గంటలు గడిచినా కృష్ణ ఖాతాలోకి డబ్బు రాలేదు. మోసపోయినట్టు గ్రహించిన అతను జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్కింగ్‌లోని ద్విచక్ర వాహనం మాయం

బంజారాహిల్స్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): పార్కింగ్‌లోని ఓ ద్విచక్ర వాహనం కనిపించకుండాపోయింది. శ్రీనగర్‌కాలనీలోని ఎల్‌ఐసీ కాలనీ శుభ ఆదిత్య రెసిడెన్సీలో నివసించే వినోద్‌కుమార్ దంత వైద్యుడు. ఈ నెల 28 విధులు ముగించుకొని అర్ధరాత్రి ఒంటిగంటకు ఇంటికి వచ్చాడు. వాహనాన్ని పార్కింగ్‌లో పెట్టాడు. మరుసటి రోజు చూడగా వాహనం కనిపించలేదు. అపార్ట్‌మెంట్ సీసీ కెమెరాలను పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తి దాన్ని తీసుకుపోతున్నట్టు రికార్డు అయింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ. 500 కోట్ల అద్దె రావాలి

● ప్రభుత్వ హాస్టళ్ల అద్దె బకాయిలు 15వ తేదీ లోపు చెల్లించాలి..

● లేకపోతే హాస్టళ్లకు తాళం వేస్తాం..



సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకుల విద్యాలయ ప్రైవేట్ భవన యాజమాన్య సంఘం ప్రతినిధులు

పంజాగుట్ట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ హాస్టళ్లకు సంబంధించిన అద్దె బకాయిలను అక్టోబర్ 15వ తేదీలోపు చెల్లించాలని, లేకపోతే హాస్టళ్లకు తాళాలు వేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకుల విద్యాలయ ప్రైవేట్ భవన యాజమాన్య సంఘం హెచ్చరించింది. అద్దె భవనాల్లో 1100 హాస్టళ్లు కొనసాగుతున్నాయని, సుమారు రూ.500 కోట్ల రూపాయల అద్దె బకాయిలు భవన యజమానులకు రావల్సి ఉందని సంఘం అధ్యక్షుడు ఏ. దేవందర్ రెడ్డి, సలహాదారు కొండా దేవయ్య పటేల్ తెలిపారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దసరా నాటికి బకాయిలు చెల్లించాలి, లేదంటే ఖాళీ చేయాలని నోటీసు ఇచ్చినా స్పందన లేదని, అందుకే మీడియా ముందుకు రావడం జరిగిందని అన్నారు. మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇస్తే స్పందన లేదని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రైవేటు యజమానులను పిలిచి మాట్లాడలని డిమాండ్ చేశారు. 950 గురుకులాలు, 150 హాస్టళ్లు మొత్తం 1100 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, సుమారు 500 కోట్ల అద్దె రావాల్సి ఉందని అన్నారు. అక్టోబర్ 15వ తేదీలోపు అద్దె బకాయిలు చెల్లించాలని, బిల్డింగ్ రెన్యూవల్ అగ్రిమెంట్, భవన అద్దె రేటు స్థిరీకరణ చేసుకోవాలని లేకపోతే హాస్టళ్లకు తాళాలు వేస్తామని వారు హెచ్చరించారు.

తరువాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. సమావేశంలో సంఘం కార్యదర్శి బండి కుమార స్వామి, నాయకులు కృష్ణమూర్తి, ప్రభాకర్ రెడ్డి,టి.లక్ష్మి నరసింహ, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

కండరాల వ్యాధి బాధితుల సమస్యలను పరిష్కరించాలి

● ప్రభుత్వం తమను ఆదుకోవాలి..

● లేకపోతే చనిపోయేందుకు అనుమతి ఇవ్వాలి..



సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నుంచి ఖైరతాబాద్ చౌరస్తా వరకు తమ ర్యాలీ తీస్తున్న మాస్క్యులర్ డిస్ట్రోఫీ బాధితులు

పంజాగుట్ట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్న వారి సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం తమను ఆదుకోనైనా ఆదుకోవాలి... లేకపోతే చనిపోయేందుకు అనుమతి ఇవ్వాలని పలువురు బాధితులు అన్నారు. తెలంగాణ మాస్క్యులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కండర క్షీణత వ్యాధి అవగాహన మాసం పురస్కరించుకుని సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన పలువురు బాధితులు మాట్లాడుతూ నాలుగు గోడల మధ్య వీల్ చైర్‌కే పరిమితమై జీవచ్ఛవాలుగా ఉన్న తమను ప్రత్యేక అవసరాలు ఉండే వారిగా గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3500 మంది బాధితులు ఉన్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. లేకపోతే చనిపోయేందుకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్ నుంచి ఖైరతాబాద్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.

ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు దోహదపడతాయి

● జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న జూబ్లీహిల్స్ డివిజన్ ఏసీపీ వెంకటగిరి, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి

బంజారాహిల్స్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు ఎంతో దోహద పడతాయని జూబ్లీహిల్స్ డివిజన్ ఏసీపీ వెంకటగిరి అన్నారు. వెంకటగిరిలోని హైలం కాలనీలో నేరాల సంఖ్య పెరుగుతుండటంతో పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నవీన్ ఇచ్చిన విరాళంతో 20 సీసీ కెమెరాలను బస్తీ సమకూర్చుకుంది. సోమవారం ఏసీపీ వెంకటగిరి, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సీసీ కెమెరాలతో అనేక చోట్ల నేరాల సంఖ్య తగుతుందని తెలిపారు. ఒక వేళ నేరం జరిగినా నిందితులను వెంటనే పట్టుకునేలా సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. హైలం కాలనీ మాదిరిగానే మిగతా బస్తీ సంక్షేమ సంఘాలు కూడా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.


కార్యక్రమంలో హైలం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నవీన్‌యాదవ్, విలాష్, సంతోష్, జూబ్లీహిల్స్ డీఐ మధుసూదన్, ఎస్‌ఐ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ట్రోఫీని గెలుచుకున్న ఈఎంఆర్‌ఐ జీహెచ్‌ఎస్ వైద్య బృందం

ముగిసిన ఆహా శతాబ్ది ఉత్సవాలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అమెరికన్ హార్ట్ అసోసియేషన్ (ఆహా) శతాబ్ది ఉత్సవాలు హెచ్‌ఐసీసీలో ముగిసాయి. శతాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా మూడు రోజులపాటు జరిగిన సదస్సులో 1200 మంది సైన్స్ నిపుణులు, హెల్త్‌కేర్ ప్రతినిధులు, ఏఏహెచ్‌ఏ గ్లోబల్ ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి సదస్సుకు హాజరైన వారికి ఆహా సంస్థ సీపీఆర్ సిమ్ వార్ కాంపిటీషన్ నిర్వహించింది. పోటీలో వివిధ జట్లు పాల్గొన్నాయి. మూడు రోజుల పాటు పలు వైద్య కళాశాలలు, ఆస్పత్రులు తమ తమ తరఫున ఏడు మంది సభ్యుల బృందాలను పోటీలోకి బరిలోకి దింపారు. చివరి రోజు ఆదివారం ఫైనల్ రౌండ్ జరిగింది. ఈఎంఆర్‌ఐ జీహెచ్‌ఎస్ (108 సర్వీసెస్) హైదరాబాద్ బృందంలోని సభ్యులు డాక్టర్ జావేద్, డాక్టర్ రవీన్, డాక్టర్ కేశవ్, డాక్టర్ రాజభరత్, డాక్టర్ రవి, డాక్టర్ సతీష్, ఫణిలు ఐఈఎంఎస్ కేరళను ఓడించి ట్రోఫీని గెలుచుకున్నారు. ఉత్సవాల్లో సత్తా చాటి విజయం సాధించిన ఈఎంఆర్‌ఐ జీహెచ్‌ఎస్ వైద్య బృందాన్ని పలువురు అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జయదేవ్

సౌరశక్తి వినియోగంతో ఓజోన్ పొరకు రక్షణ

● తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జయదేవ్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సౌరశక్తిని వినియోగించడం ద్వారా ఓజోన్ పొరను కాపాడుకోవచ్చని తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జయదేవ్ అన్నారు. ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సనత్‌నగర్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(టీజీపీసీబీ) ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓజోన్ పొరకు నష్టం వాటిల్లకుండా ప్రతిఇంట్లోనూ రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోవడం, ఎయిర్ కండిషన్ల వినియోగాన్ని తగ్గించడం, ప్రజారవాణాను వినియోగంచాల్సిన అవసరం ఉందన్నారు. ఓజోన్ దినోత్సవం సందర్భంగా 'పర్యావరణ పరిరక్షణలో ఓజోన్ పాత్ర' అంశంపై డిగ్రీ కళాశాలల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పీసీబీ సభ్య కార్యదర్శి జి.రవి, బోర్డు సభ్యురాలు విజయలక్ష్మి, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ కన్జర్వేషన్ రిసోర్స్ పర్సన్ జె.పద్మ, సామాజిక శాస్త్రవేత్త డబ్ల్యుజి. ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దాసరి వీరన్న ముదిరాజ్

రికార్డ్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించాలి

పంజాగుట్ట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో పూర్వ వీఆర్‌ఏలు అయిన తాము రెవెన్యూశాఖతో పాటు వివిధ శాఖల్లో రికార్డ్ అసిస్టెంట్లుగా కొనసాగుతున్నామని, తమలో ఇంటర్ చదివిన వారికి జూనియర్ రెవెన్యూ అధికారి (జేఆర్వో)గా పదోన్నతి కల్పించాలని తెలంగాణ రికార్డు అసిస్టెంట్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు దాసరి వీరన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నరసింహమౌర్యలు మాట్లాడుతూ ప్రస్తుతం రెవెన్యూ వ్యవస్థను పటిష్ఠ పరిచే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, డిగ్రీ అర్హతతో పరీక్ష నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో తమకు సుమారు 15 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న తమకు జేఆర్వోగా అవకాశం కల్పించాలన్నారు. 2014 నుంచి నేటి వరకు చనిపోయిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలని, వీఆర్ఏ నుంచి పదోన్నతి పొందిన ఉద్యోగులకు జీతం బకాయిలు చెల్లించాలని అన్నారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని వారు ప్రకటించారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

● కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

బంజారాహిల్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అన్నారు. ఫిలింనగర్ జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛత సేవ-2024 పేరిట విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ విద్యార్థులతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్తీలు, కాలనీలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఆటో కార్మికులకు అందచేయాలని సూచించారు. నీటి నిలువ లేకుండా చూసుకోవడంతో దోమల బెడదను అరికట్టవచ్చని చెప్పారు.

ఇద్దరు పిల్లలతోపాటు తల్లి అదృశ్యం

సనత్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ పోయిందని ఫిర్యాదు చేసేందుకు పిల్లలను తీసుకువెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శ్యామల కుంట లక్ష్మీనారాయణ పార్క్ ప్రాంతంలో బుడిగ జంగం శేఖర్ అతడి భార్య బుడిగ జంగం కవిత, పిల్లలు యాదమ్మ (3)సిద్దు (11 నెలలు)తో కలిసి ఉంటున్నారు. కవిత సెల్‌ఫోన్ పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెప్పి ఈనెల 23న ఇద్దరు పిల్లలను తీసుకొని ఇంటి నుంచి బయలుదేరింది. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన తర్వాత బస్టాప్‌కు వెళ్లింది. తర్వాత తిరిగి ఆమె ఇంటికి చేరలేదని భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

పెంటాజోసిన్ ఇంజెక్షన్‌లను సరఫరా చేస్తున్న ఇద్దరి అరెస్ట్

● ఏడు ఇంజెక్షన్లు, నగదు స్వాధీనం

పంజాగుట్ట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిమ్‌లో కసరత్తు చేస్తూ శరీర కండరాలు పెంచుకోవడానికి పెంటాజోసిన్ ఇంజెక్షన్‌లను సరఫరా చేస్తున్న ఇద్దరిని పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఏడు ఇంజెక్షన్‌లు, నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం యూసుఫ్ గూడ శ్రీకృష్ణానగర్‌కు చెందిన ఎండీ. నయీమ్ ఉద్దీన్(39),కందిగుడాకు చెందిన మహేష్ (32)లు హోండా యాక్టీవాపై ఈ నెల 28న రాత్రి అనుమానాస్పద స్థితిలో అమీర్‌పేట కమ్మ సంఘం వద్ద నుంచి వెళుతుండగా అక్కడ వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు వారిని ఆపి ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పారు. అనుమానంతో వాహనం డిక్కీ తెరిచి చూడగా అందులో ఏడు ఇంజెక్షన్‌లు కనిపించాయి. ఏమిటని వారిని అడుగగా మధుమేహ రోగులకు ఇచ్చే ఇంజెక్షన్‌లు అని చెప్పారు. వాటిని పరిశీలించగా పెంటాజోసిన్ ఇంజెక్షన్ అని తేలింది. వారిని పీఎస్ కు తరలించి విచారించగా అసలు విషయాన్ని నయీమ్ ఉద్దీన్ వెల్లడించాడు. తాను జిమ్‌కు వెళుతున్న సమయంలో కండరాలను పెంచడానికి పెంటాజోసిన్ ఇంజెక్షన్‌లను తీసుకుంటున్నారని తెలుసుకోవడంతో తాను కూడా ఇంజెక్షన్ తీసుకున్నానని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో అధిక ధరకు వాటిని సేకరించి అవసరమైన వారికి సరఫరా చేస్తున్నట్టు చెప్పాడు. ఎవరెవరికి విక్రయించాడో వారి గురించి ఆరా తీస్తున్నామని పోలీసులు తెలిపారు. గతంలో నయీమ్ ఉద్దీన్ అరెస్టు అయ్యాడని, జైలు నుంచి వచ్చిన తరువాత పాత పద్ధతిని మార్చుకోలేక తిరిగి విక్రయిస్తున్నాడని తెలిపారు. నయీమ్ ఉద్దీన్, మహేష్‌లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని పోలీసులు తెలిపారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తాం

● ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

బంజారాహిల్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తామని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. షేక్‌పేట డివిజన్ వివేకానందనగర్‌కాలనీలో రూ.14 లక్షతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్‌పేటలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్టు చెప్పారు. ఇవి పూర్తి కాగానే సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. డివిజన్లలో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఈ మోహన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ప్రదీప్, కాలనీ ప్రసిడెంట్ కృష్ణ, సెక్రటరీ ప్రవీణ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న హ్యాండ్ టు హ్యాండ్ ప్రదర్శన



ఉత్పత్తులను పరిశీలిస్తున్న సందర్శకులు

బంజారాహిల్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పండగల సీజన్ మొదలైంది. దసరా, నవరాత్రుల్లో ప్రత్యేకంగా కనిపించాలని ఫ్యాషన్ ప్రియులు మొగ్గు చూపిస్తుంటారు. ఈ తరుణంలో ఫ్యాషనబుల్‌గా ఉండే ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు షాపింగ్ కోసం అనేక చోట్లకు వెళుతుంటారు. ఈ నేపథ్యంలో బంజారాహిల్స్ రోడ్డు నంబర్-12 కలింగ కల్చరల్ సెంటర్‌లో సిల్క్, కాటన్ ఉత్పత్తులతో మొదలైన హ్యాండ్ టు హ్యాండ్ ప్రదర్శన మహిళలను విశేషంగా ఆకట్టుకుంటుంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేశ వ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేత కారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో పెట్టి వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రదర్శన అక్టోబర్ 6 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు 11 కేవీ ఇమేజ్ గార్డెన్ ఫీడర్ పరిధిలో, మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు 11 కేవీ ఫోనిక్స్ ఫీడర్ పరిధిలో, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4 గంట వరకు 11 కేవీ గఫార్ నగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని తెలిపారు.

జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో

3 నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



బంజారాహిల్స్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ పెద్దమ తల్లి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ 3వ తేదీన అమ్మవారికి తెల్లవారు జామున ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం పూజాదికాలు చేసి బాలాత్రిపుర సుందరీదేవిగా అలంకరిస్తారు. 4న గజలక్ష్మి, 5న అన్నపూర్ణాదేవి, 6న గాయత్రిదేవి, 7న లలితాదేవి, 8న రాజరాజేశ్వరిదేవి, 9న సరస్వతిదేవి, 10న దుర్గాదేవి, 11న మహిషాసుర మర్ధినీదేవిగా12న పెద్దమ్మ తల్లిగా అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇందుకోసం ప్రత్యేక పూలతో ఆలయాన్ని అలంకరిస్తున్నారు.

దసర ఉత్సవాలకు కోట నీలిమకు ఆహ్వానం

బేగంపేట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహకాళీ ఆలయంలో జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు డా.కోట నీలిమను ఆలయ ఈవో మనోహర్‌రెడ్డి ఆహ్వానించారు. సోమవారం ఆలయ పూజారితో కలిసి కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమను కలిసి దసరా ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

అంబేడ్కర్ వర్సిటీ భూమి జేఎన్ఎఫ్ఏయూకి కేటాయించొద్దు

● వర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి సంబంధించిన పది ఎకరాల స్థలాన్ని జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జేఎన్ఎఫ్ఏయూ) కేటాయించొద్దని పూర్వ విద్యార్థుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ బడుగు బలహీనవర్గాలకు తక్కువ ఫీజులతో ఉన్నత విద్యనందిస్తుందని, ఈ విశ్వవిద్యాలయ భూమిని వేరు విశ్వవిద్యాలయానికి కేటాయించడాన్ని అసోషియేషన్ తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వం 10 ఎకరాల భూమి కేటాయింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో విశ్వవిద్యాలయ నోడల్ ఆఫీసర్ డా.బానోత్ ధర్మ, అసోసియేషన్ అధ్యక్షుడు సాకా వెంకటేశ్వర్‌రావు, సెక్రటరీ డా.ఉదయని, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగికి వేధింపులు... కేసు నమోదు

పంజాగుట్ట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఓ ట్యాక్స్ కన్సల్టెన్సీ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని వేధిస్తున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ మహిళ ట్యాక్స్ కన్సల్టెన్సీ కార్యాలయంలో పనిచేస్తుంది. అదే కార్యాలయంలో పని చేస్తున్న హెచ్‌ఆర్ ఉద్యోగి ఆమెను కొంతకాలంగా వేధిస్తున్నాడు. దీంతో ఆమె షీ టీమ్స్ ను ఆశ్రయించింది. కౌన్సెలింగ్ చేసినా మార్పు కనిపించకపోవడంతో ఆ మహిళ పంజాగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కుట్టుమిషన్ల పంపిణీలో శ్రీనివాస్ యాదవ్, మేరు సంఘం ప్రతినిధులు

టైలరింగ్ బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం టైలరింగ్ బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, నూతన షాపులను నిర్మించి పునరావాసం కల్పించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం మోండా మార్కెట్‌లోని ఓల్డ్ జైల్‌ఖాన వద్ద గోడ కూలి షాపులు కూలిపోయిన బాధితులకు మేరు సంఘం ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌లు, ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ డెబ్బై ఏళ్లుగా టైలరింగ్ వృత్తి చేసుకుంటూ జీవిసాగిస్తున్నారని, దురదృష్టవశాత్తు ఊహించని ప్రమాదంలో షాపులు, కుట్టు మిషన్‌లు కోల్పోయారని అన్నారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన మేరు సంఘం ప్రతినిధులను అభినందించారు. బాధితులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు,మాజీ కార్పొరేటర్ ఆకుల రూప,వెంకటేషన్ రాజు, మేరు సంఘం అధ్యక్షుడు కృష్ణహన్మంతరావు పాల్గొన్నారు.


ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ కిశోర్‌బాబుకు వీడ్కోలు పలుకుతున్న మజ్దూర్ యూనియన్ నాయకులు

దక్షిణ మధ్య రైల్వేలో 61 మంది ఉద్యోగ విరమణ

చిలకలగూడ,సెప్టెంబరు,30, (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రెల్వే, సికింద్రాబాద్‌లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 61 మంది సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. హెడ్ క్వార్టర్స్, సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లతో పాటు లాలాగూడ వర్క్‌షాప్‌లో వీరు పనిచేశారు. ఉద్యోగులకు రావలసిన గ్రాట్యుటీ, పీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌లు వారి ఖాతాల్లో జమ చేస్తూ,వారికి వచ్చే పెన్షన్ వివరాలు అందజేశారు.


నిందితులతోపాటు స్వాధీనం చేసుకున్న బైకులతో పోలీసులు

బైకులు చోరీ చేస్తున్న ముఠా అరెస్ట్

● ఇద్దరు నిందితులతోపాటు మైనర్

సనత్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): బైకు చోరీలకు పాల్పడుతున్న ఒక ముఠాలోని ఇద్దరు సభ్యులతోపాటు మైనర్ బాలుడిని సనత్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లికి చెందిన మజ్జి శివశంకర్ (20),మోతే గోవింద అలియాస్ గోవింద్ (19), మైనర్ బాలుడితోపాటు ముఠాగా ఏర్పడ్డారు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు బైక్ చోరీలు చేయడం మొదలుపెట్టారు. వీరందరూ కలిసి ఇళ్ల ముందు పార్క్ చేసి ఉన్న బైకులను చోరీ చేస్తున్నారు. జగద్గిరిగుట్ట, గోల్కొండ, కూకట్‌పల్లి, సనత్‌నగర్ ప్రాంతాల్లో 9 బైకులు చోరీ చేశారు. సనత్‌నగర్ ఎస్ఆర్‌టీలో కోటపల్లి రాములు అనే వ్యక్తి ద్విచక్రవాహనాన్ని చోరీ చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సనత్‌నగర్ పోలీసులు సీసీ టీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించారు. ఆదివారం చోరీచేసిన ద్విచక్రవాహనంపై వెళుతున్న ముగ్గురిని పోలీసులు గుర్తించారు. అదుపులో తీసుకొని ప్రశ్నించగా చోరీలు చేస్తున్న విషయాన్ని ఒప్పుకున్నారు. దాంతో వీరిని అరెస్ట్ చేసిన పోలీసులు వీరి వద్ద నుంచి 9 బైకులు స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు.

పేకాట ఆడుతున్న ఇంటిపై దాడి

పంజాగుట్ట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఓ ఇంటిలో జూదం ఆడుతున్నట్టు అందిన సమాచారం మేరకు పంజాగుట్ట పోలీసులు ఆ ఇంటిపై దాడి చేశారు. నిర్వాహకుడితో పాటు మరో నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 5,270 రూపాయల నగదు, ఐదు సెల్‌ఫోన్లు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ శోభన్ తెలిపారు. బేగంపేట బీఎస్ మక్తాకు చెందిన ఎస్. పవన్ కుమార్ ఆటకు కొంత తీసుకుంటూ తన ఇంట్లో పేకాట శిబిరం నిర్వహిస్తున్నాడు. పంజాగుట్ట పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున ఆ ఇంటిపై దాడి చేశారు. నిర్వాహకుడు పవన్ కుమార్‌తో పాటు జూదం ఆడుతున్న రావుల కృష్ణమూర్తి, బి.ఆనంద్ కుమార్,పస్పుల రఘు, కందూరి శేఖర్‌లను అరెస్టు చేశారు. వారిపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

సెల్‌ఫోన్ చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు


అరెస్టు చేసిన నిందితులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నగరంలో వరుసగా సెల్‌ఫోన్ చోరీలకు పాల్పడుతున్న ముఠా ఆటకట్టించారు నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు. గోపాలపురం పోలీసులతో కలిసి నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారిపై ఇప్పటికి 10 కేసులు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి 9 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.. గజ్వేల్‌కు చెందిన కవిత, మేడ్చల్‌కు చెందిన ప్రసాద్ ముఠాగా ఏర్పడి బస్టాపుల్లో, రద్దీగా ఉండే ప్రాంతాల్లో పర్యటిస్తూ అదనుచూసి ప్రయాణికుల బ్యాగుల్లోని సెల్‌ఫోన్‌లు చోరీ చేస్తున్నారు. గోపాలపురం పరిధిలో వరుస చోరీలు జరుగుతుండటంతో నిఘాపెట్టిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద కొట్టేసిన సెల్‌ఫోన్‌లు కొనుగోలు చేస్తున్న కాచిగూడకు చెందిన రఫీయుద్దిన్, మోయిద్దిన్‌లనూ పోలీసులు అరెస్టు చేశారు.

పార్కింగ్‌లోని ద్విచక్ర వాహనం మాయం

బంజారాహిల్స్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): పార్కింగ్‌లోని ఓ ద్విచక్ర వాహనం కనిపించకుండాపోయింది. శ్రీనగర్‌కాలనీలోని ఎల్ఐసీ కాలనీ శుభ ఆదిత్య రెసిడెన్సీలో నివసించే వినోద్‌కుమార్ దంత వైద్యుడు. ఈనెల 28 విధులు ముగించుకొని అర్ధరాత్రి ఒంటిగంటకు ఇంటికి వచ్చి, వాహనాన్ని పార్కింగ్‌లో పెట్టాడు. మరుసటి రోజు చూడగా వాహనం కనిపించలేదు. సీసీ కెమెరాలను పరిశీలించగా గుర్తుతెలియని వ్యక్తి దాన్ని తీసుకుపోతున్నట్టు రికార్డు అయింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు పిల్లలతోపాటు తల్లి అదృశ్యం


ఇద్దరు పిల్లలతో కవిత

సనత్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ పోయిందని ఫిర్యాదు చేసేందుకు పిల్లలను తీసుకువెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శ్యామలకుంట లక్ష్మీనారాయణ పార్క్ ప్రాంతంలో బుడిగ జంగం శేఖర్ అతడి భార్య బుడిగ జంగం కవిత, పిల్లలు యాదమ్మ (3)సిద్దుతో కలిసి ఉంటున్నారు. కవిత సెల్‌ఫోన్ పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెప్పి ఈనెల 23న ఇద్దరు పిల్లలను తీసుకొని ఇంటి నుంచి బయలుదేరింది. పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తర్వాత బస్టాప్‌కు వెళ్లి తిరిగి ఇంటికి చేరలేదని భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు ప్రారంభించారు.

ఆశ్రమ పాఠశాలల క్రీడాపోటీలు ప్రారంభం



రాష్ట్ర గిరిజనశాఖ ఆశ్రమ పాఠశాలల 8 జిల్లాల జోనల్ క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్

బోయిన్‌పల్లి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థుల 8 జిల్లాల అండర్ 014, అండర్-17 జోనల్ స్థాయి క్రీడాపోటీలు బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో సోమవారం బోయిన్‌పల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై హైదరాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కోటజీతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడా పతాకావిష్కరణ చేసి జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ క్రమంలో వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుండి వచ్చిన 700 మంది వివిధ జిల్లా క్రీడాకారులు చేసిన మార్చ్ ఫాస్ట్‌తో గౌరవ వందనం స్వీకరించారు. ఈ క్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ వాలీబాల్ క్రీడను విద్యార్థులతో కాసేపు ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపుతూ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారన్నారు. కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ క్రీడలలో 377 మంది బాలురు, 323 మంది బాలికలు, పీఈటీలు 40 మంది పాల్గొన్నారని, ఈ క్రీడలలో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక చేయనున్నట్లు గిరిజన సంక్షేమశాఖ హైదరాబాద్ జిల్లా క్రీడా అధికారిణి జ్యోతి వెల్లడించారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ అధికారులు దేవేందర్, హెచ్‌డబ్ల్యుఓలు రఘుమారెడ్డి, రెబ్బక్క, నీలిమ, వెరోనికా, సదా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

● తెలంగాణ తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగలక్ష్మి


ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలపై ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

అడ్డగుట్ట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలంగాణ తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్‌రాం కమ్యూనిటీహాలులో నిర్వహించిన తల్లుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులతో పాటు పిల్లలందరికి నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మారేడుపల్లి మండలంలోని అంగన్‌వాడి సెంటర్లలో ఉపాధ్యాయులు ఆయాలు లేకపోవడంతో పిల్లలకు అందాల్సిన భోజనం అందించలేకపోతున్నారన్నారు. దీని వల్ల రైట్ టు ఫుడ్ హక్కు ఉల్లంఘన కిందికి వస్తుందన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సీహెచ్ లక్ష్మీనారాయణ, బాలల హక్కుల పరిరక్షణ వేదిక కో-కన్వీనర్ రమాదేవి, ప్రవీణ్, తల్లుల సంఘం మండల కన్వీనర్ జమున, శోభ, రమాదేవి, పుష్పలత, కాంపెల్లి శ్రీనివాస్, శాంత, హాజీ బేగం, స్వరూప, శ్రామల, ఎం.వీ ఫౌండేషన్ ఆర్గనైజర్లు సువర్ణ, సుమలత, లావణ్య పాల్గొన్నారు.

రుణభారం మోయలేక.. చావే శరణ్యమని భావించి..

● పురుగుల మందు తాగిన భార్యాభర్తలు, ముగ్గురు కుమారులు


ఉస్మానియాలో నేలపైనే ముగ్గురు అన్నదమ్ములకు చికిత్స

దిల్‌సుఖ్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో ఓ కుటుంబం ఆత్మహత్యకు యత్నించింది. భార్యాభర్తలు, ముగ్గురు కుమారులు పురుగుల మందు తాగిన సంఘటన సోమవారం రాత్రి సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలుకు చెందిన వెంకటేశ్వరప్రసాద్(60), లత (55) దంపతులకు సందీప్(30), సాయి స్వరూప్(28), వంశీకృష్ణ(26) సంతానం. వెంకటేశ్వర ప్రసాద్ తొమ్మిదేళ్ల క్రితం కుటుంబంతో కలిసి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కోదండరాంనగర్ కాలనీలో నివసిస్తూ గౌతంనగర్ కాలనీలో కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవిస్తున్నారు. వెంకటేశ్వరప్రసాద్, రెండో కుమారుడు సాయి స్వరూప్ కిరాణదుకాణం నడుపుతుండగా, మొదటి కుమారుడు సందీప్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. మూడో కుమారుడు వంశీకృష్ణ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు.

దుకాణం కోసం రూ. 12 లక్షల అప్పు

రూ. 12 లక్షలు అప్పు చేసి కిరాణా దుకాణాన్ని అభివృద్ధి చేశారు. గత ఏడాది దుకాణం ఉన్న వీధిలో రహదారి మరమ్మతు పనులు చేపట్టారు. పనులు పూర్తికాకపోవడంతో గిరాకీ తగ్గింది. రాబడి తగ్గడం, అప్పులకు వడ్డీ చెల్లిస్తుండడంతో పూట గడవడం కష్టం అయింది. ఏడాది నుంచి కిరాణా దుకాణం సరిగా నడవకపోవడంతో అప్పుల్లో కూరుకుపోయారు. వడ్డీలు కూడా చెల్లించ లేని పరిస్థితి నెలకొంది. అప్పు ఇచ్చిన వారు డబ్బు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో కొన్ని నెలలుగా తీవ్ర మానసికక్షోభకు గురవుతున్నారు. వీటి నుంచి బయట పడాలంటే తమకు చావే శరణ్యమని భావించారు. ఈ క్రమంలో సాయి స్వరూప్ గౌలిగూడ వెళ్లి వెళ్లి పీఎస్-77 అనే పురుగుల మందు కొనుగోలు చేసి తీసుకొచ్చాడు. సోమవారం రాత్రి కుటుంబ సభ్యులు ఐదుగురు పురుగుల మందును నీటిలో కలుపుకుని తాగారు.

పురుగుల మందు తాగామంటూ కిరాయిదారుడికి ఫోన్

తాము పురుగుల మందు తాగామని వెంకటేశ్వరప్రసాద్ తమ ఇంట్లో కింది పోర్షన్‌లో కిరాయికి ఉంటున్న వారికి ఫోన్ చేసి చెప్పాడు. వారు వెంటనే 100, 108కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి పైకి వెళ్లి తలుపు కొట్టారు. స్పృహలో ఉన్న రెండవ కుమారుడు తలుపులు తీశాడు. పోలీసులతో సంఘటన స్థలానికి చేరుకున్న సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి, ఎస్ఐ మారయ్య ఐదుగురినీ 108 అంబులెన్స్‌లో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ముగ్గురు కుమారుల ఆరోగ్యం నిలకడగా ఉందని, భార్యాభర్తలు అపస్మారక స్థితిలో ఉన్నట్లు వైద్యులు వెల్లడించారని ఎస్ఐ తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అలరించిన భక్తి సంగీత విభావరి


త్రినాథరావును సత్కరించిన నిర్వాహకులు

చిక్కడపల్లి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శ్రీసాయి సుస్వరాలు సంస్థ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా త్యాగరాయగానసభలో సోమవారం నిర్వహించిన భక్తి సంగీత విభావరి అలరించింది. కార్యక్రమంలో భాగంగా గాయనీగాయకులు ఝాన్సీశోభ, సుశీలదేవి, సౌభాగ్యలక్ష్మి, కల్యాణి, మంజుల, పద్మలత, స్వర్ణ, లక్ష్మీరత్నం తదితరులు ఆధ్యాత్మిక గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు త్రినాథరావును సన్మానించారు. వంశీరామరాజు, బీజేపీ నేత వంశీ, మల్లెపూల వెంకటరమణ, నిర్వాహకులు జ్యోతిర్మయి, నర్సింహులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు దోహదపడతాయి

● జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న జూబ్లీహిల్స్ డివిజన్ ఏసీపీ వెంకటగిరి, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి

బంజారాహిల్స్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని జూబ్లీహిల్స్ డివిజన్ ఏసీపీ వెంకటగిరి అన్నారు. వెంకటగిరిలోని హైలం కాలనీలో నేరాల సంఖ్య పెరుగుతుండటంతో పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నవీన్ ఇచ్చిన విరాళంతో 20 సీసీ కెమెరాలను బస్తీ సమకూర్చుకుంది. సోమవారం ఏసీపీ వెంకటగిరి, ఇనిస్పెక్టర్ వెంకటేశ్వర రెడ్డి కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సీసీ కెమెరాలతో అనేక చోట్ల నేరాల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. ఒకవేళ నేరం జరిగినా నిందితులను వెంటనే పట్టుకునేలా సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. హైలం కాలనీ మాదిరిగానే మిగతా బస్తీ సంక్షేమ సంఘాలు కూడా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హైలం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నవీన్‌యాదవ్, విలాష్, సంతోష్, జూబ్లీహిల్స్ డీఐ మధుసూదన్, ఎస్ఐ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మీకు అండగా ఉంటాం : రిటైర్డ్ అధికారులకు సీపీల భరోసా


రిటైర్డ్ అధికారిని సత్కరిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు


రిటైర్డ్ ఉద్యోగులతో సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్‌ల పరిధిలో పదవీ విరమణ చేసిన అధికారులకు సీపీలు సీవీ ఆనంద్, సుధీర్‌బాబు, సైబరాబాద్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌లు ఘనంగా సత్కరించారు. సోమవారం ఆయా కమిషనరేట్ కార్యాలయాల్లో సోమవారం జరిగిన కార్యక్రమాల్లో సీపీలు మాట్లాడుతూ మీకు అండగా ఉంటామని, రిటైర్‌మెంట్ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్‌ను సకాలంలో అందేలా చూస్తామన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం రిటైర్ అయిన 21 మంది (11 మంది ఎస్సైలు, 9 మంది ఏఎస్సైలు, ఒకహోమ్‌గార్డు), రాచకొండ కమిషనరేట్‌లో సీసీఎస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ బద్యా, చేవెళ్లలో ఏఎస్ఐ సనావల్లి శంకరయ్యలను ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో జాయింట్ సీపీ అడ్మిన్ పరిమళ హనా నూతన్ చీఫ్ అడ్మిన్ అధికారి శ్రీనివాస్, అడ్మిన్ డీసీపీ పి.ఇందిర, పోలీసు సంఘం అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


ఫుట్‌పాత్‌లను పరిశీలిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకటేశ్వర్లు

ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు: ఏసీపీ

తిరుమలగిరి సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌లను ఆక్రమించి పాదచారులకు ఇబ్బంది కలిగించినట్లయితే క్రిమినల్ కేసులు పెడతామని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ హెచ్చరించారు. సోమవారం బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు నుంచి డైమండ్ పాయింట్ హోటల్ వరకు ఆపరేషన్ రోప్ నిర్వహించారు. షాపుల ఆక్రమణలు అక్రమ పార్కింగ్‌లను తొలగించారు. షాపుల యజమానులు తమ సైన్ బోర్డులను రోడ్లపై నుంచి తొలగించాలని ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దని హెచ్చరించారు. షాపుల ముందు వాలెట్ పార్కింగ్‌లను ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించి, అవగాహన కల్పించారు. షాపుల ముందు ఫుట్‌పాత్ లను ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆపరేషన్ రోప్ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధు బాబు, సిబ్బంది ఉన్నారు.

కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని పూర్తిచేయాలి

● బోయినపల్లి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్


కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న టి.ఎన్.శ్రీనివాస్ తదితరులు

సికింద్రాబాద్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రసూల్‌పుర కట్టమైసమ్మ కృష్ణానగర్ కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని కంటోన్మెంట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మధుకర్ నాయక్‌కు బోయినపల్లి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత శాసనసభ్యుడు జి.సాయన్న ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం రూ.40లక్షల నిధులు మంజూరు చేశారని, దాంతో పనులు ప్రారంభించారని తెలిపారు. అయితే కమ్యూనిటీ హాలు నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయిందని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన మధుకర్ నాయక్‌కు విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ చొరవ చూపి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.

వక్ఫ్ బిల్లుపై సూచనలు ఇచ్చా : మల్కా కొమురయ్య

సికింద్రాబాద్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): దేశమంతటా వక్ఫ్ బోర్డు ఆస్తులతో సంబంధం ఉన్న వేలాది మంది వ్యక్తులపై ప్రభావం చూపుతున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తన వంతుగా ప్రతిపాదనలు చేసినట్టు పారిశ్రామిక వేత్త, విద్యావేత్త మల్కా కొమురయ్య తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లు-2024కు మద్దతుగా కోట్లాది పిటిషన్లు స్వీకరించిన తర్వాత సంయుక్త పార్లమెంటరీ కమిటీ తాజాగా నగరంలో సమావేశమైన సందర్భంగా తాను తగిన సూచనలు చేసినట్టు సోమవారం మహీంద్రాహిల్స్‌లో మీడియా ప్రతినిధులకు తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పాలనకు అర్థవంతమైన, శాశ్వతమైన సంస్కరణలు తీసుకురావడానికి దోహదపడే విధంగా సమగ్ర కార్యచరణపత్రాన్ని జేపీసీ చైర్మన్ జగదాంబిక పాల్‌కు అందచేసినట్టు ఆయన వెల్లడించారు. కాగా జేపీసీ సభ్యులు అపరాజిత సారంగి, తేజస్వి సూర్య, డీకే అరుణను కూడా కలిసి ఈ మేరకు నివేదిక అందచేసినట్టు తెలిపారు.


ఉపాధ్యాయురాలు మేరిని సత్కరిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు స్వరూప

ఉపాధ్యాయురాలికి ఉద్యోగ విరమణ సత్కారం

పద్మారావునగర్,సెప్టెంబరు,30,(ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి కృష్ణానగర్‌లోని ప్రభుత్వ పాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు లూర్దు మేరీకి ప్రధానోపాధ్యాయురాలు స్వరూప మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు.


వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

జీహెచ్‌ఎంసీ పారిశుధ్య సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

సికింద్రాబాద్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ పారిశుధ్య సిబ్బందికోసం మారేడుపల్లిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాలులో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర వైద్య పరీక్షలు జరిపారు. అవసరమైన వారికి విటమిన్ టాబ్లెట్లు, ఇతర ఔషధాలు పంపిణీ చేశారు. మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక వైద్య శిబిరాన్ని పరిశీలించారు.



దసరా ఉత్సవాలకు డా.కోట నీలిమకు ఆహ్వానం

బేగంపేట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళీ ఆలయంలో జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు డా.కోట నీలిమను ఆలయ ఈవో మనోహర్‌రెడ్డి ఆహ్వానించారు. సోమవారం ఆలయ పూజారితో కలిసి సనత్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జీ కోట నీలిమను కలిసి దసరా ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.


తిరుపతి లడ్డూ వివాదంపై సత్వర న్యాయ విచారణ చేపట్టాలని, దేవాలయాలన్నింటినీ ప్రభుత్వ ఆధీనం నుంచి విముక్తి కలిగించాలని ప్యారడైజ్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్ నేతలు